13న పోలింగ్ స్టేషన్ల పరిధిలో సెలవు కలెక్టర్

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్
ప్రకాశం - నెల్లూరు- చిత్తూరు పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజక వర్గ ఎంఎల్‌సి ఎన్నికల ను పురస్కరించుకుని జిల్లాలో పోలింగ్ రోజు అనగా ఈ నెల 13న(సోమవారం) పోలింగ్ జరగనున్న 100 పోలింగ్ స్టేషన్ల పరిధి లో సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి యం.హరి నారాయణన్ శుక్ర వారం ఒకప్రకటన లో పేర్కొన్నారు.

ఉపాధ్యాయులను వేధిస్తూ కక్షసాధింపు

ఫ్యాప్టో రాష్ట్ర ఛైర్మన్ వెంకటేశ్వర్లు
డిఇఒ కార్యాలయం ఎదుట నిరసన

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్
ఉపాధ్యాయులను వేధింపులకు గురి చేస్తే జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్యాప్టో రాష్ట్ర ఛైర్మెన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ వైఖరిని నిరశిస్తూ శుక్రవారం స్థానిక జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ప్యాప్టో నేతృత్వంలో ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఉద్దేశపూర్వకంగా ఉపాధ్యాయులను వేధింపులకు గురి చేస్తూ కక్షసాధింపులకు పాల్పడం దుర్మార్గంగా ఉందన్నారు. షోకాజ్ నోటిసులు జారీ చేయడం వంటి చర్యలు మానుకోవాలన్నారు. ప్రభుత్వ వేధింపుల కారణంగా ఆరుగురు ఉపాధ్యాయులు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. బోధనేతర పనులు 60 రికార్డులు, 26 యాప్‌ల పేరుతో ఉపాధ్యాయులు విద్యార్థుల బోధనపై సమయం కేటాయించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యా సంస్కరణల పేరుతో ప్రాథమిక, ఉన్నత విద్యను నాశనం చేసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని, ఉపాధ్యాయుల సఖ్యను తగ్గించడంతో పాటు పాఠశాలల విలీనం పేరుతో మూసి వేసే కార్యక్రమానిన చేపడుతోందని, ప్రభుత్వ విరంకుశ వైఖరిని ఉపాధ్యాయ సంఘాలు ఐఖ్యంగా ఎదుర్కోవాలన్నారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఉపాధ్యాయులను వేధించడం పనిగా పెట్టుకోవడం అత్యత శోచనీయమని, వైఖరి మార్చుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ప్యాప్టో నేతృత్వంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

ఈ ధర్నా కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు జివి రమణ, చెంగల్రాయ మందడి, గుణశేఖర్‌రెడ్డి, శేఖర్, కత్తి శేఖర్, ఎస్‌ఎం భాషా, ముక్తార్ అహ్మద్‌లతో పాటు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రలోభాలకు 'ఎర'

డబ్బు తీసుకోకపోతే అంతు తేలుస్తాం!
ప్రభుత్వ టీచర్లకు 'వైసిపి' బెదిరింపులు
చిన్న విద్యాసంస్థలకు రూ.5 లక్షలు
కార్పొరేట్ సంస్థలకు రూ.10 లక్షలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో
అధికార వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌సి పదవుల కోసం నానా గడ్డి కరుస్తోంది. సామదాన దండోపాయాలను ఉపయోగిస్తోంది. ఎన్నికల చేర్పింపు నుంచి పోలింగ్ వరకూ మంత్రులు, ఎంఎల్‌ఎలు, స్థానిక ప్రజాప్రతినిధులూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఎలాగైనా పిడిఎఫ్ ఎంఎల్‌సిల స్థానంలో అడ్డదారులు తొక్కి వైసిపి అభ్యర్థులను గెలిపించుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నాయి. ఆత్మీయ సమావేశాలు, విందులు, రహస్య మంతనాలు జరుపుతున్నాయి. వాలంటీర్ల ద్వారా ఈ కార్యక్రమం గుట్టుచప్పుడు కాకుండా నడుస్తోంది. ముఖ్యంగా చంద్రగిరి, పుంగనూరు, వెంకటగిరి, శ్రీకాళహస్తి నియోజకవర్గాల్లో అధికార పార్టీ ఎంఎల్‌ఎలు స్వయంగా రంగంలోకి దిగి టీచర్ల సంఘాలనూ, టీచర్లను బెదిరింపులకు పాల్పడుతున్నారు. 'మేం ఇచ్చిన ఓటుకు నోటు తీసుకోకపోతే మండలాల్లో పనిచేయలేరు. బదిలీల ఉంటాయి' అని బెదిరిస్తున్నారు. ముఖ్యంగా చిన్నగొట్టిగల్లు, రొంపిచెర్ల, యర్రావారిపాలెం, చంద్రగిరి, పాకాల మండలాల్లో బెదిరింపులకు దిగుతున్నారు. ఎంఎల్‌సి కల్పలతారెడ్డి నేరుగా చిత్తూరు గిరింపేట మున్సిపల్ టీచర్లతో ఒక్కో ఓటుకు ఐదువేల రూపాయలు ఇచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. దీనికి మున్సిపల్ టీచర్ల సంఘం నాయకులు నాయకత్వం వహించడం గమనార్హం. తిరుపతి బైరాగిపట్టెడలోని ఆర్‌ఆర్ ప్రైవేట్ విద్యాసంస్థలో విందులు, వినోదాలు ఏర్పాటు చేసి ప్రైవేట్ టీచర్లకు ఓటుకు మూడు నుంచి ఐదువేల రూపాయలు పంచేశారు. తిరుపతి రూరల్‌లో చిగురువాడ, మల్లంగుంట, సి.మల్లవరం, తిరుచానూరు, పెరుమాళ్లపల్లి, గొల్లపల్లి పంచాయతీల్లో వాలంటీర్లే స్లిప్పులతో పాటు ప్రైవేట్, ప్రభుత్వ టీచర్లకు ఐదువేల రూపాయల పంపిణీకి సిద్ధమయ్యారు. తిరుపతి 48వ డివిజన్‌లో శుక్రవారం రాత్రి ఓటుకు 500 ఇచ్చేందుకు అధికార పార్టీ తెరలేపింది.

పుంగనూరు నియోజకవర్గంలో పుంగనూరు, చౌడేపల్లి, రామసముద్రం మండలాల్లో అధికార పార్టీ ఏజెంట్లుగా తయారై బహిరంగంగానే ఓటుకు ఐదువేలు ఇస్తున్నారు. చౌడేపల్లిలో ప్రభుత్వ టీచర్లు 'మేం గురువులం.. విద్యార్థులకు విద్యా బుద్దులు చెప్పి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే స్థాయి మాది.. ఓటుకు అమ్ముడుబోం.. స్వతంత్రులుగా ఉంటాం.. మీ డబ్బు మాకొద్దు' అంటూ ఖరాఖండిగా చెప్పడంతో వైసిపి నాయకులు తిరుగుముఖం పట్టారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తొట్టంబేడు, రేణిగుంటలలో ఎంఎల్‌ఎ బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలోనే పంపిణీలు టకటకా జరిగిపోతున్నాయి. వెంకటగిరి నియోజకవర్గంలో నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి సంబంధించి ఎన్‌బికెఆర్ స్కూలు సిబ్బంది ద్వారా పంపిణీ జరుగుతోందని తెలుస్తోంది. పుంగనూరు పెద్దిరెడ్డి, చంద్రగిరి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, శ్రీకాళహస్తి బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, గూడూరు వరప్రసాద్‌రావు, తిరుపతి కరుణాకర్‌రెడ్డి బాధ్యత తీసుకుని పోటాపోటీగా పంపిణీ కార్యక్రమాన్ని రాత్రికి రాత్రే ఊపందుకునేలా చేస్తున్నారు. పట్టభద్రులు, టీచర్ల ఓటింగ్‌లో ఏ నియోజకవర్గానికి ఎక్కువ ఓట్లు వస్తే సిఎం జగన్ వద్ద మన్ననలు పొందేందుకు పోటీ పడుతున్నారు. ఏదిఏమైనా చిన్నపాటి ప్రైవేట్ స్కూళ్లకు ఐదు లక్షలు, కార్పొరేట్ వాటికి పది లక్షల పైన నజరానా ప్రకటించినట్లు తెలుస్తోంది. శని, ఆదివారాల్లో మందు, విందు ప్రవాహం ఊపందుకోనుంది. మేధావులు పోటీ చేసే ఎన్నికల్లో అధికార పార్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా నీచ రాజకీయాలకు పాల్పడటం పాల్పడటం విమర్శలకు తావిస్తోంది.

కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు...

ఉద్యోగ భద్రత, మినిమం టైంస్కేల్ ఇవ్వాలి

ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి పి.బాబురెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి
తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దశలవారీగా కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పి, నాలుగేళ్లు కావస్తున్నా ఒక్కరినీ రెగ్యులర్ చేయలేదని,.. అవుట్‌సోర్సింగ్, గెస్ట్ ఫ్యాకల్టీ, పార్ట్ టైం అకాడమిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పేరుతో అతి తక్కువ జీతాలతో పని చేయించుకుంటున్నారని ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని పిడిఎఫ్ పక్షాన శాసనమండలిలో కషి చేస్తామని తూర్పు రాయలసీమ పిడిఎఫ్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పి. బాబురెడ్డి అన్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయులకు ఉద్యోగులకు ఉన్న సౌకర్యాలు కాంట్రాక్టు, తాత్కాలిక ఉద్యోగులందరికీ వచ్చేలా కషి చేస్తామని తెలిపారు. తాత్కాలిక ఉద్యోగులందరూ రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు చట్టం ఉన్నా ప్రభుత్వం అమలు చేయకపోవడం వివక్షతో కూడిందన్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా సెలవులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని వెంటనే ప్రభుత్వ హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిలో పోరాటం చేస్తామని కాంట్రాక్ట్, తాత్కాలిక ఉపాధ్యాయులకు,అధ్యాపకులకు, ఉద్యోగులకు అండగా నిలబడతామని తమకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బాబు రెడ్డి పొక్కిరెడ్డి కోరారు..

పిడిఎఫ్ అభ్యర్థులకే మా మద్దతు : జైభీమ్ ఆర్మీ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి
ఈనెల 13వ తేదీన జరగనున్న తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ(పట్టభద్రులు, ఉపాధ్యాయులు) ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థులకే తమ సంపూర్ణ మద్దతని జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకుడు పులి శ్రీకాంత్ స్పష్టం చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శుక్రవారం ఆయన వామపక్ష పార్టీలు, వాటి అనుబంధ సంఘాల నాయకులను కలసి పీడీఎఫ్ అభ్యర్థులకు తన మద్దతును ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ తన మూడున్నరేళ్ల పాలనలో తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నారని విమర్శించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయన్నారు. ఉపాధ్యాయులపై కక్ష సాధింపులు ఎక్కువై పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పీడీఎఫ్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని జై భీమ్ ఆర్మీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జై భీమ్ ఆర్మీ నాయకుడు ఐటీయూ నాయకుడు రమేష్, సిఐటియు నాయకులు అంగేరి పుల్లయ్య, గంధం మణి, పెనగడం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

దొంగ ఓట్లు విచారించి తొలగించండి : టిడిపి

చిత్తూరు అర్బన్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ భారీగా దొంగ ఓట్లను నమోదు చేయించిందని, వెంటనే విచారణ జరిపి దొంగ ఓట్లను అరికట్టాలంటూ తెలుగుదేశం నాయకులు జిల్లా ఎన్నికల సహాయ అధికారి, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లుకు ఆధారాలతో సహా దొంగ ఓట్ల జాబితాను అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు దొరబాబు, రామానాయుడు, పులివర్తి నాని, సురేంద్ర కుమారులు మాట్లాడుతూ ఒక్క తిరుపతిలోనే 7వేలకు పైగా దొంగ ఓట్లు ఉన్నాయని, అలాగే చిత్తూరు జిల్లాలో అనేక ప్రాంతాల్లో అధికార పార్టీ దొంగ ఓట్లను నమోదు చేసిందని ఫిర్యాదు చేశారు. చికెన్ షాప్ డోర్ నెంబర్లలో 18 ఓట్లు, ఖాళీ ఫ్లాట్ డోర్ నెంబర్ తో ఎనిమిది ఓట్లు ఇలా అనేక అక్రమాలు చోటు చేసుకున్నట్లు తెలిపారు. ఫేక్ సర్టిఫికెట్లు, సంతకాలు, అధికారుల స్టాంపులు కూడా తయారు చేయడం అధికార పార్టీ అక్రమాలకు నిదర్శనం అన్నారు. జిల్లాలో ఉన్న దొంగ ఓట్ల పై సమగ్ర విచారణ జరిపి అరికట్టాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కోరారు. ఇంత పెద్ద ఎత్తున బోగస్ ఓట్లు నమోదు కావడంపై సమగ్ర విచారణ జరిపి ఓటర్ల నమోదు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు : కలెక్టర్

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్
ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి యం.హరి నారాయణన్ పేర్కొన్నారు. శుక్రవారం సాయం త్రం ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు పట్టభద్రుల ఉపాధ్యాయుల నియోజక వర్గ శాస న మండలి ఎన్నికల నిర్వహణ కు సంబం ధించి వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా నోడల్ అధికారులు, తహ శీల్దార్లు, ఎ ం పి డి ఓ లతో జిల్లాలో పోలింగ్ నిర్వహణ కు సంబంధించిన ఏర్పాట్లు పై సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫ రెన్స్ కు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డిఆర్ఓ ఎన్. రాజశేఖర్, చిత్తూరు నగరి, పలమనేరు, కుప్పం ఆర్డీఓ లు రేణుక, సుజన, శివ య్య, నోడల్ అధికా రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 13 న జిల్లా లో ప్రశాంత వాతా వరణంలో పోలింగ్ నిర్వహణకు అవ సరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలన న్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ లోనూ పోలింగ్ సిబ్బంది కి అవసరమైన ఏర్పా ట్లు పూర్తి చేయాల న్నారు. పోలింగ్ స్టేషన్ లలో బ్యారికేడ్లు, ర్యాంపులు ఏర్పాటు చేయాలని, వీల్ ఛైర్స్ అందు బాటులో ఉండాలన్నారు. ఈ నెల12 వ తేదీన 4 రెవెన్యూ డివిజన్ కేంద్రాలలో డిస్ట్రి బ్యూటర్ కేంద్రాలు కం రిసెప్షన్ సెంటర్ లో పోలింగ్ సిబ్బం ది కి పోలింగ్ మెటీరియల్ ను చెక్ లిస్టు ప్రకారం అంద జేయాలని తెలి పారు. పోలింగ్ విధులు నిర్వర్తించేం దుకు కేటాయించిన సిబ్బంది అందరూ వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్లు లకు చేరు కున్నది లేనిది పరిశీలించాలని, రిజర్వ్ సిబ్బందిని అందు బాటులో ఉంచు కోవాలన్నారు.. ఈ నెల 13 న అన్ని పోలింగ్ స్టేషన్ల లో ఉదయం 8 గం.లకు పోలిం గ్ ప్రారంభం కావాల ని, తమ ఓటు హక్కు ను వినియోగించు కునేందుకు వచ్చిన ఓటర్ల కు తాగునీటి సదుపాయం ఏర్పా టు చేయాలని, క్యూ లైన్ లను పక్కా గా నిర్వహించాలని తెలి పారు.. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వీడియోగ్రఫీని తప్పని సరిగా చేయాలని ఆదేశించారు. పట్టభద్రుల పోలింగ్ స్టేషన్స్ లో ఖచ్చితంగా రెండు ఓటింగ్ కంపార్ట్మెంట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. డివిజన్ల వారీగా డిస్ట్రిబ్యూషన్ కేం ద్రాలు, తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ ల ఏర్పాటు ,ట్రాన్స్పోర్టేషన్ తదితర అంశాల పై సమీక్షించారు.

16న కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు :జేసీ

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్
ఈ నెల 16 న శాసన మండలి ఎన్నికల కౌంటింగ్ ను పగడ్బం దీ గా నిర్వహించేం దుకు సిద్ధం కావా లని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొ న్నారు. శుక్రవారం ఆర్ వి ఎస్ కాలేజీ ఆడిటో రియం నందు ప్రకా శం- నెల్లూరు- చిత్తూ రు పట్టభద్రుల ఉపా ధ్యాయుల నియోజ క వర్గశాసనమండలి ఎన్నికలు ఈ నెల 13 న జరగనున్న నేప థ్యం లో కౌంటింగ్ ఈనెల 16న ఆర్ వి ఎస్ కాలేజ్ లో నిర్వహణ లో భాగంగా కౌంటింగ్ సిబ్బందికి రెండో సారి శిక్షణా తరగతులను తిరు పతి, అన్న మయ్య, చిత్తూరు జిల్లాల వారీగా నిర్వహించారు. డిఆర్ఓ ఎన్.రాజశేఖర్ పర్య వేక్షించారు. మాస్టర్ ట్రైనర్ వి.ఆర్. చంద్రమౌళి కౌంటింగ్ నిర్వహణ, సందేహాలను నివత్తి చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో తిరుపతి, అన్న మయ్య డి ఆర్ ఓ లు శ్రీనివాసరావ్, సత్యనారాయణ, జడ్పీ సి ఈ ఓ ప్రభా కర్ రెడ్డి, చిత్తూరు, నగరి, కుప్పం, పలమనేరు మదనపల్లె, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి గూడూరుఆర్డీఓలు రేణుకా, సుజన, శివయ్య, మురళి, చంద్ర ముని రాణార్, రామారావు, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు పిఆర్‌సి అరియర్లు చెల్లించాలి

పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్
ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం తనలో విలీనం చేసుకున్న తరువాత వారికి ఆనందం కంటే ఆక్రోశమే మిగిలిందని పీడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. తిరుపతిలో ఆర్టీసీ ఉద్యోగులను కలిసి వారి సాదక బాధలను విన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు 2017 నుంచి పిఆర్‌సి అరియర్లు రావాలని, 2020 విలీనం తరువాత వాటిని చెల్లిస్తామని చెప్పినా ఇంతవరకూ అతీగతీ లేదన్నారు. బోనస్, సంపాదిత సెలవులు, డే ఔట్, నైట్‌ఔట్, ఓవర్‌టైం అలవెన్స్‌లు, ఆఖరికి యూనీఫాం కూడా లేదని ఆర్టీసీ ఉద్యోగులు వాపోయారు. ఆర్టీసీ ఆధునీకరణ పేరుతో స్థలాలను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారన్నారు. పని ఒత్తిడి పెరిగి డ్రైవర్లు, కండక్టర్లకు గుండెపోటు వస్తుందన్నారు.

శ్యాంప్రసాద్‌రెడ్డి గెలిస్తే మద్యం ఏరులే : టిడిపి

చిత్తూరుఅర్బన్: కల్తీ మద్యం విక్రయించి కోట్లాది రూపాయలు ప్రభుత్వ ధనం లూటీ చేయడంతో పాటు 11 మంది ప్రాణాలను పొట్టనపెట్టుకొని కల్తి మద్యం విక్రయ కేసులో ఏ -3 ముద్దాయి శ్యాంప్రసాద్‌రెడ్డిని అధికార పార్టీ అభ్యర్థిగా ప్రకటించడంపై తెలుగుదేశం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం మాఫియా నాయకుడ్ని అభ్యర్థిగా ప్రకటించడం చూస్తే అధికార పార్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా వ్యవహరిస్తోందన్నారు. ఇలాంటి నేతలను పెద్దల సభకు పంపాలా అనే విషయాన్ని ఓటర్లు ఆలోచించి ఓట్లు వేయాలని కోరారు. రాష్ట్రంలో సాగుతున్న అరాచక పాలనకు నిదర్శంగా ఉందన్నారు. పెద్దల సభకు మేదావులను ఎన్నుకోవాలని సూచించారు. శ్యాంప్రసాద్‌రెడ్డి గెలిస్తే రాష్ట్రవ్యాప్తంగా మద్యాన్ని ఏరులై పారిస్తారని విమర్శించారు.

పక్కాగా జాతీయ నులిపురుగుల నిర్మూలన : కమిషనర్

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్
జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పక్కాగా నిర్వహించాలని నగర కమిషనర్ డా. జె అరుణ అధికారులను ఆదేశించారు. ఈనెల 14 నుండి 18వ తేదీ వరకు నేషనల్ డీ వార్మింగ్ డే కార్యక్రమానికి సంబంధించి శుక్రవారం నగరపాలక కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... పిల్లల కడుపులోని నులిపురుగులను నివారించడం ద్వారా పిల్లల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని చెప్పారు. ఏడాది నుంచి 19 ఏళ్ల వయసున్న పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయాలన్నారు. అందుకోసం అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, జూనియర్ కళాశాలలో తగిన విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. మాత్రలను వినియోగించడంపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించాలని, స్థానిక ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ప్రజారోగ్య విభాగం అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్యక్రమానికి సంబంధించిన వివరాలను యాప్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలకు అవసరమైన మందులను సంబంధిత ఉపాధ్యాయులు, ఏఎన్ఎం లకు పంపిణీ చేశారు. సమావేశంలో ఎంపీడీవో రాఘవేంద్ర వర్మ, ఎంహెచ్వో డా.లోకేష్, ప్రజారోగ్య విభాగం అధికారులు, అర్బన్ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

రేపు 'యోగ' పాదయాత్ర

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్ : రిషి ప్రభాకర్ విద్యా కేంద్ర, సిద్ధ సమాధి యోగ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన యోగ పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు యోగాచార్యులు నరేంద్ర కుమార్ తెలిపారు. శుక్రవారం విజయం డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం యోగ కు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్ఫూర్తితో ప్రజా ఆరోగ్యం సంక్షేమం కోసం ఈ పాదయాత్రను చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈనెల 12వ తేదీ ఉదయం 6.30కి నగరంలోని విజయం డిగ్రీ కళాశాల నుండి పాదయాత్ర ప్రారంభమై కాణిపాకం వరకు కొనసాగుతుందన్నారు. అనంతరం స్వామివారి దర్శనంతో పాదయాత్ర పూర్తి అవుతుందన్నారు. ఈ సమావేశంలో సిద్ధ సమాధి యోగ సభ్యులు బ్రహ్మయ్య, సుబ్రహ్మణ్యం, రెడ్డప్ప, జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.



కన్సల్టెన్సీ మోసగాడు అరెస్టు

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్ కన్సల్టెన్సీ పేరుతో సుమారు రూ.70 లక్షల వరకు మోసం చేసిన అనిల్ కుమార్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. గత కొంత కాలంగా సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తానని ఆశ బలికి అమాయకులైన బి.టెక్ పూర్తిచేసిన విద్యార్థులను టార్గెట్ చేసి వారి వద్ద నుండి పెద్ద మొత్తంలో సుమారు 70 లక్షల వరకు డబ్బులు కాజేసిన జి.అనిల్ కుమార్ రెడ్డి (33)ని చిత్తూర్ క్రైమ్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసారు. ఈ మోసాలకు అనిల్ కుమార్‌కు సహకరించిన అతని స్నేహితుడు శివ కుమార్ (26)నూ అరెస్టు చేశారు. తిరుపతి కొర్లగుంట నందు నివాసముంటున్న సాయి శ్రీనివాస్ కు బెంగుళూరు లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని అతని వద్ద నుండి డబ్బులు తీసుకొని అతనిని మోసం చేసాడని బాధితుడి ఫిర్యాదు మేరకు చిత్తూరు జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి ఆదేశాలతో చిత్తూరు క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించి శుక్రవారం ముద్దాయిలను అరెస్ట్ చేశారు. ఇతను దాదాపు 25 మందిని మోసం చేసినట్టు తెలుస్తోంది. మన రాష్ట్రం లోనే కాకుండా పక్క రాష్ట్రంలోనూ ఇతని బాధితులు ఉండటంతో దాని పై కూడా విచారణ చేస్తామని ఇటువంటి కన్సల్టెన్సీ లపై దష్టి సారిస్తామని తెలియజేసారు.ఇలాంటి దళారులను నమ్మి మోసపోవద్దని, ఇప్పటికే ఏదైనా కన్సల్టెన్సీ చేతిలో మోసపోయిన వారు వెంటనే వారి సంబందింత పోలీస్ స్టేషన్ లో తెలపాలని కోరారు.

వృద్ధుడు అదృశ్యం

చిత్తూరుఅర్బన్: చిత్తూరు మురకంబట్టులోని ఇందిరమ్మ కాలనీ గ్రామానికి చెందిన స్వామినాధన్ (81) అదృశ్యమయ్యాడు. తండ్రి లేట్ సంజీవి నాయకర్. జనవరి 31 వతేది ఉదయము సుమారు 10.30 గంటలకు తన ఇంటి నుంచి మురకంబట్టుకు బయలుదేరి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. గతంలోనూ ఇలా రెండు మూడుసార్లు వెళ్లిపోయి వారం పది రోజులకు వచ్చేవాడని, అలాగే వస్తాడని ఇన్నాళ్లూ ఎదురుచూశామని కుటుంబ సభ్యులు తెలిపారు. ఎంతకీ రాకపోవడంతో పోలీసు స్టేషన్‌లో స్వామినాధన్ భార్య కృష్ణవేణి ఫిర్యాదు చేసింది. ఆచూకి తెలిసినవారు చిత్తూరు తాలూకా పోలీస్ స్టేషన్ సెల్ నెం.9440796715 కు సమాచారము ఇవ్వవలసినదిగా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించండి

సీడీపీవోకు వినతి

చిత్తూరుఅర్బన్: అంగన్వాడీ వర్కర్లు, సహాయకుల సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ అండర్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు షకీల నేతృత్వంలో యూనియన్ నాయకులు శుక్రవారం చిత్తూరు సీడిపివో కు వినతి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి షకీల మాట్లాడుతూ తెలంగాణా తరహాలో ఏపిలోని అంగన్వాడీల జీతాలను పెంచాలని అలాగే యాప్‌ల పేరుతో అంగన్వాడీలు ఒత్తిడికి గురికాల్సి వస్తోందని వెంటనే రద్దు చేయాలన్నారు. మూడు నెలలుగా జీతాలు అందక అల్లాడుతున్నారని వెంటనే జీతాలు విడదల చేయాలన్నారు. దీర్ఘకాలికంగా ఉన్న అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం స్పందించి వెంటనే పరిష్కరించాలని కోరారు.

ప్రజాగళాన్ని వినిపించే వ్యక్తులను ఎన్నుకుందాం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: శాసనసభకు ప్రజాగళాన్ని వినిపించే వ్యక్తులను ఎన్నుకోవాలని ప్రజా సంఘ నాయకురాలు సరిత అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో పిడిఎఫ్ అభ్యర్థి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాసన మండలిలో ప్రజా సమస్యలపై గొంతెత్తి మాట్లాడే పిడిఎఫ్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్ రెడ్డికి ఒకటో నెంబర్ ప్రాధాన్యత ఓట్లు వేయాలన్నారు. బ్యాలెట్‌లోని 21వ నెంబరులో ఒకటే నెంబరు నమోదుచేసి వెంకటేశ్వర రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి శాసన మండలికి పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రజా సంఘ నాయకులు వెంకటేశ్వరరావు, గోవింద, బాలు తదితరులు పాల్గొన్నారు.

అన్నాక్యాంటీన్‌లో అన్నదానం

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: పేద ప్రజలకు అన్న క్యాంటీన్‌తో కడుపునిండా భోజనం అందించడమే టీడీపీ లక్ష్యమని మండల టీడీపీ అధ్యక్షుడు స్వామిదాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని 24 గొల్లపల్లె గ్రామంలోని టీడీపీ నేత బాబు నాయుడు కుమారుడు పవన్ నాయుడు పుట్టినరోజు సందర్భంగా పలువురు టీడీపీ నేతలతో కలిసి అన్న క్యాంటీన్‌లో 137వరోజూ అన్నదాతలు బాబు నాయుడు, పవన్ నాయుడులు, టీడీపీ నేత స్వామిదాస్ కలిసి 150మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు నరసింహులునాయుడు, కుమార్ నాయుడు, గిరిబాబు రెడ్డి, లీలారెడ్డి, రాజేంద్ర నాయుడు, ప్రభాకర్, విష్ణు, గోపి, బుజ్జిబాబు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



ప్రజాశక్తి-గుడిపల్లి: మండలంలోని ఇద్దరు వ్యక్తులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక సహాయం శుక్రవారం ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో బాధితులకు అందజేశారు. వివరాలు.. కోట చెంబగిరి గ్రామానికి చెందిన మునిరాజు కు రూ.1.80 లక్షలు, గుడిపల్లి హరిజనవాడకు చెందిన నవీన్ కుమార్ కు రూ. 2 లక్షలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ రామ్మూర్తి, సర్పంచ్ చంద్రయన్, ప్రచార కార్యదర్శి వెంకటాచలం, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు

వైభవంగా శుక్రవారం పూజ

ప్రజాశక్తి-వెదురుకుప్పం: చవటకుంట మహాభారత ఆలయంలోని శ్రీకృష్ణ ద్రౌపతి సమేత ధర్మరాజుల వారి సన్నిధిలో శుక్రవారం పూజ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భారతం మెట్టకు చెందిన వైసీపీ నేత, మార్కెటింగ్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మరకాలకుప్పం రామయ్య, విజయ దంపతులు, కుమార్తెలు స్వర్ణ, చందులు, స్థానిక సర్పంచ్ శిల్ప శంకర్ దంపతులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఆలయ అర్చకులు దేవతామూర్తులకు అభిషేక, పూజా కైంకర్యాలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బండి ఉమాపతి రెడ్డి, ఛైర్మన్ హరినాథ్ రెడ్డి, పెద్దలు కష్ణారెడ్డి, కొండారెడ్డి, సోమ సుందర్ రెడ్డి , ధనంజయ రెడ్డి, పద్మనాభరెడ్డి, బండి ఢిల్లీ ప్రసాద్ రెడ్డి, గుండుపల్లి జయరాం, పరమాత్మయ్యా, గోపి, ఉభయ దారుల కుటుంబ సభ్యులు రాణమ్మ శివలింగం, సింధుజ కుమార్, మంజుల శివ , విజయ భాస్కర్, అరుణ్, కష్ణయ్య, భక్తులు పాల్గొన్నారు.

విద్యాసామాగ్రి పంపిణీ

ప్రజాశక్తి-చౌడేపల్లె: మండలంలోని మేకలచిన్నేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రేగంటి దేవానంద్ తన తండ్రి విశ్రాంత సబ్ ఇన్‌స్పెక్టర్ రేగంటి నరసింహులు 18వ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం 10వ, 9వ తరగతుల విద్యార్థులకు ఒక పాడ్, జామెంట్రీ బాక్స్, లాంగ్ స్కేల్, పెన్స్ ప్రధానోపాధ్యాయులు నాగమల్లిక పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత రేగంటి దేవానంద్ మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లి దండ్రులను ఆజన్మాంతం మర్చిపోకూడదన్నారు. తల్లిదండ్రులు కోల్పోతే తిరిగి పొందలేమని, తల్లిదండ్రులు ప్రత్యక్ష దేవుళ్లతో సమానమన్నారు. నేడు చాలా మంది విజ్ఞానవంతులు అనాధాశ్రమంలో ఉంచుతున్నారన్నారు. నవ మాసాలు మోసి, విద్యాబుద్ధులు చెప్పించి ఉన్నత పదవులు అధిరోహించేలా అహర్నిశలు శ్రమించేవారిని మర్చిపోకూడదన్నారు. చిన్న తనం నుండి సేవాభావం కలిగి ఉండాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రవికుమార్, తేజ్ కార్తీక్, యోగ్ నిఖిల్, ఉపాధ్యాయులు శివరాత్రి వీరభద్రయ్య, దామోదరం, శ్రీనివాసులు, గోవిందు, లింగయ్య, బీసాబత్తిని పురుషోత్తం, చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ద్విచక్ర వాహనాల వేలం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ద్విచక్ర వాహనాలకు వేలం వేయనున్నట్లు సిఐ నరసింహారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్రమ మద్యం తరలిస్తూ పట్టుబడిన 9 వాహనాలను ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం వేలం జరపనున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు ప్రవేశ రుసుం చెల్లించి పేర్లు నమోదు చేసుకుని వేలంలో పాల్గొనాలన్నారు.

బాట గంగమ్మ జాతర చాటింపు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని ప్రజలను అను గ్రహిస్తున్న బాట గంగమ్మ జాతర ఈనెల 11,12 తేదీలలో నిర్వహించనున్నట్లు శుక్రవారం చాటింపుతో గ్రామ ప్రజలకు తెలిపారు. భక్తులు విచ్చేసి ఈ జాతర జయప్రదం చేయాలని ఆలయ అధికారులు తెలిపారు.

నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

ప్రజాశక్తి-సోమల: నులిపురుగుల నివారణకు ఈనెల 14వ తేదీ జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని సదుం మండలంలో వైద్య సిబ్బంది చేపట్టారు. మండలంలోని అన్ని పాఠశాలలకు, కళాశాలలకు, అంగన్‌వాడీ కేంద్రాలకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేసినట్లు చెరుకు వారి పల్లి వైద్యాధికారిని గిరీష రెడ్డి తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నులిపురుగుల నివారణ మాత్రలను ఈనెల 14వ తేదీలోపు పిల్లల చేత మింగించాలని తెలిపారు. దీనికి సంబంధించిన సూచనలను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వరప్రసాద్, ఎంఈఓ, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది నీలకంఠ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వాడాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఈ నెల 14వ తేదీ జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ ఏర్పాట్లు పురస్కరించుకొని మండలంలో వైద్యశాఖ సహకారంతో 1-19 ఏళ్లలోపు అంగన్వాడీ కేంద్రం, పాఠశాలల్లో, కళాశాలల్లో, వసతి గృహాలల్లో, బడిబయట పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. టిఫిన్, భోజనం తిన్న తర్వాతే ఈ మాత్రలు వేసుకోవాలని, ఆరోగ్యం సరిగాలేనివారు ఈ మాత్రలు వేసుకోకూడదన్నారు. మండలానికి 7,715 మాత్రలు సరఫరా చేశారన్నారు. మండలంలోని ఎఎన్ఎం, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని పిల్లలందరూ ఈ మాత్రలు వేసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రైవేట్ కళాశాల యాజమాన్యం విద్యార్థులతో ఈ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. వైద్యశాఖ సిబ్బందితో కలిసి మదర్ థెరిసా కళాశాల యాజమాన్యానికి ఆల్బెండజోల్ మాత్రలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మురళీ కృష్ణ, కళాశాల డీన్ వై.మధుసూదన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, వైద్య సిబ్బంది నాగార్జున, కరుణాకర్, భారతి తదితరులు పాల్గొన్నారు.

రామకుప్పం: విద్యార్థిని, విద్యార్థులకు రక్తహీనత లేకుండా నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలను ప్రతి ఒక్కరికీ అందజేయాలని ఎంపీడీవో రాధాకృష్ణ, విజలాపురం, రామకుప్పం, వీర్నమల పరిధిలోని ఆసుపత్రి వైద్యులు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధ్యాయులకు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలకు రక్తహీనత, కడుపునొప్పి, వాంతులు వంటివి రాకుండా ఆల్బెండజోల్ మాత్రలను అందజేయాలన్నారు. చేతులను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరమన్నారు. మంచి పోషక ఆహారం తీసుకోవాలని సూచించారు. డాక్టర్లు లోకేష్, శేఖర్, ఉపాధ్యాయులు గోవిందరాజులు, నారాయణశెట్టి తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ వ్యర్థాలను రోడ్లపై వేస్తే చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: తిరుపతి నగరంలోని రహదారుల పైన, రహదారుల పక్కన భవన నిర్మాణ వ్యర్థాలను వేస్తే తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ అనుపమ అంజలి హెచ్చరించారు. తిరుపతి గెస్ట్ లైన్ పక్కన వెళుతున్న అన్నమయ్య మార్గ్ లో కొంతమంది భవన వ్యర్థాలను గుట్టలుగా పోసి వుండడాన్ని శుక్రవారం పరిశీలిస్తూ మునిసిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది, ప్లానింగ్ సిబ్బంది ఇలాంటి వాటిపై తీవ్రంగా స్పందించి సంబంధిత వ్యక్తులపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. రహదారులపై భవన నిర్మాణ వ్యర్థాలను వేసే వారిపై నిఘా పెట్టి తగు చర్యలు చేపట్టి చట్ట పరిధి మేరకు భారీ స్థాయిలో అపరాధ రుసుం విధించాలన్నారు. అవసరమున్న చోట ఫెన్సింగ్ వేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు చర్యలు చేపట్టాలని, రహదారులపై భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్తా చెదారంలాంటివి వేస్తే తగు చర్యలు తీసుకుంటామనే హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వ్యర్థాలను రహదారులపై వేసే వాహనాల ఫోటోలను మునిసిపల్ సిబ్బందికి పంపించేలా చూడాలని ఈ సందర్భంగా కమిషనర్ అనుపమ అంజలి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సునీత, ఎస్.ఈ తిరుమాలిక మోహన్, ఎంఈ వెంకట్రామిరెడ్డి, డిఈ విజయకుమార్ రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ షణ్ముగం పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా యువత

ప్రజాశక్తి- పిచ్చాటూరు: యువకులు జల్సాల కోసం అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడరాదని.. సీఐ సురేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం నీరువాయి పంచాయతీ కార్యాలయం వద్ద యువతకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మంచి మార్గంలో ఉండాలని... క్రమశిక్షణతో ముందుకెళ్తే జీవితం సుఖమయంగా ఉంటుందన్నారు. అనంతరం ఇటీవల పోలీస్ ఉద్యోగాల్లో ప్రతిభ చూపిన పాల్ దినకర్‌ను అభినందించారు. అతనికి తండ్రి లేకపోవడంతో ఉద్యోగానికి అవసరమయ్యే ఖర్చు తనే భరిస్తానని భరోసా ఇచ్చారు. ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకటముని, సర్పంచ్ సుగ్రప్రియ వెంకటేష్, యువకులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా వేదవిద్య అమలుకు చర్యలు : టిటిడి ఈవో

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ-2020 ప్రకారం వేదవిద్యను ప్రణాళికాబద్ధం చేసి అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని టిటిడి ఈవో ఏవి.ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో గల కార్యాలయంలో ఈవో శుక్రవారం వేద వర్సిటీ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ వర్సిటీ ప్రాంగణంలో వేదిక్ హెరిటేజ్ కారిడార్, ఆగమ, పౌరోహిత్య హెరిటేజ్ కారిడార్లు ఏర్పాటుచేసి ఇందులో వేదాలు, ఆగమాలు, పౌరోహిత్యం తదితర విషయాలపై సమాచారాన్ని ప్రదర్శించేలా చర్యలు చేపట్టాలన్నారు. వర్సిటీ పచ్చదనం, పరిశుభ్రతతో అలరారే విధంగా అధ్యాపకులు, విద్యార్థులు నడుచుకోవాలని సూచించారు. హాస్టల్లో డిట్టం ప్రకారం తయారుచేసే భోజనం పూర్తి నాణ్యతగా ఉండేలా ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఇంజనీరింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. బ్రాడ్ కాస్టింగ్ ద్వారా నిత్యం వేదమంత్రాలు వినిపించేలా వర్సిటీ ప్రాంగణంలో తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పాఠ్యాంశాలకు సంబంధించి మరింత ప్రమాణాలు పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. నిత్య అనుష్టానం కోసం ప్రత్యేకంగా వేదికతో కూడిన సభాస్థలి ఏర్పాటు చేయాలన్నారు. వేదాల రికార్డింగ్ కోసం వేద రికార్డింగ్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వేదాల సారాన్ని భవిష్యత్తు తరానికి అందించేందుకు మరింత లోతుగా పరిశోధనలు చేయాలని సూచించారు. విద్యార్థులకు సాంప్రదాయ సబ్జెక్టులతో పాటు మోడ్రన్ లాంగ్వేజెస్ బోధించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అందుబాటులో ఉన్న దాదాపు రెండు లక్షల పైచిలుకు రాతప్రతుల స్కానింగ్ పనులను ఎస్వీ మాన్యుస్క్రిప్ట్ ప్రాజెక్ట్ ద్వారా వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో టిటిడి జెఈవో సదా భార్గవి, ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, రిజిస్ట్రార్ డా.రాధేశ్యామ్, ఇఇ శ్రీ మల్లికార్జున ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

26న 'సి ఫర్ క్యాస్ట్' పుస్తకంపై సమీక్ష

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): సమాజంలోని పరిస్థితులు, కుల రాజకీయాలతో దిగజారుతున్న విలువలు, సాంఘికోద్యమకారులకు ఎంతగానో ఉపయోగపడే ' సి ఫర్ క్యాస్ట్ ' పుస్తకంపై ఈనెల 26న ఎస్వీయూ సెనేట్ హాల్‌లో బ్లూ వింగ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహిస్తున్నట్లు బ్లూ వింగ్స్ ఫౌండేషన్ చీఫ్ అడ్వైజర్ శివరామకృష్ణ రావు తెలిపారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శివరామకృష్ణ మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలను గ్రామస్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు అవగాహన కల్పించడం కోసం బ్లూ వింగ్స్ ఫౌండేషన్ పనిచేస్తుందన్నారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పొలిటికల్ లీడర్షిప్ వ్యవస్థాపకులు, సీనియర్ జర్నలిస్టు సతీష్ చందర్ రాసిన సి ఫర్ క్యాస్ట్ పుస్తకంలో సమాజంలో కుల వివక్షత, సివిల్ సర్వీసెస్, పరిశోధకులకు, శాస్త్ర విద్యార్థులకు అధ్యాపకులకు ఎంతగానో ఉపయోగంగా చక్కగా వివరించారన్నారు. కార్యక్రమానికి మేధావులు, విద్యార్థులు, అధ్యాపకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మల్లికార్జున, గోపి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి-యాదమరి: ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని చిత్తూరు డిఎస్పి శ్రీనివాసమూర్తి శుక్రవారం తనిఖీ చేశారు. మండల పరిధిలో గట్టి భద్రతా చర్యలు చేపట్టాలని సిఐ శ్రీనివాసులు రెడ్డి, ఎస్సై సుమన్‌లకు ఆదేశించారు. పోలింగ్ జరిగే ప్రదేశంలో 144 సెక్షన్ అమల్లో ఉన్నట్లు తెలిపారు.

ఎంఈఓ గా చంద్రశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి-పుంగనూరు: మండల విద్యాశాఖ అధికారిగా ఇ.చంద్రశేఖర్ రెడ్డి ఎంఆర్‌సిలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన వెంకటరమణారెడ్డి సెలవుల్లో ఉండడంతో చంద్రశేఖర్ రెడ్డికి ఎంఈఓ గా బాధ్యతలు ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న విద్యా కానుక, నాడు నేడు, జగనన్న గోరుముద్ద, విద్యకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను అందించేందుకు కషి చేస్తానని తెలిపారు. అలాగే రానున్న 10వ తరగతి ఫలితాల్లో జిల్లాలోని పుంగనూరు మండలం ప్రథమ స్థానం వచ్చేలా కషి చేస్తానన్నారు. ఆయనకు ఎస్‌టియు సంఘ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు హరి కిషోర్ రెడ్డి, మోహన్, శ్రీధర్, బుడ్డన్న, ప్రభాకర్, శ్రీరాముల్ రెడ్డి, నరేంద్ర, మంజునాథ్, సిఆర్‌పిలు, మండల విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: గంగమ్మ జాతర, ఉగాది పండుగను పురస్కరించుకొని స్థానిక చిత్తూరు ఉమ్మడి జిల్లా స్థాయిలోని వాలీబాల్ పోటీలు మొగసాల కుటుంబీకులు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంతవరకు 30 టీములు నమోదైనట్లు తెలిపారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.30,116, రెండవ రూ.20,116, మూడవ 15,116, నాల్గవ రూ.10,116 లు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మొగసాల జగదీష్, రాజంపేట పరిశీలకులు మొగసాల కష్ణమూర్తి, మండల ఎంపీపీ మొగసాల రెడ్డప్ప, స్థానిక సర్పంచులు వెంకటేష్, కష్ణారెడ్డి, రాజప్ప, బాలకష్ణ, వెంకటేష్, వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

బాధితులకు నష్టపరిహారం

ప్రజాశక్తి-నాయుడుపేట: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్లు మరియు భవనాల శాఖ వారు రోడ్ల విస్తరణ, అభివద్ధికి శ్రీకారం చుట్టారు. ఇందులో బాగంగా విశాఖ పట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివద్ధిలో భాగంగా ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ (ఏ డి బి) ఆర్థిక సహాయంతో తిమ్మాజికండ్రిగ- కొత్తపేట, పండ్లూర్ రైల్వే గేట్ మీదుగా తిమ్మాజికండ్రిగ నుంచి ఎన్ హెచ్ -5 హైవే నాయుడుపేట వరకు 9 కి.మీ పొడవున 4 లైన్ల రోడ్డును విస్తరించేందుకు శ్రీకారం చుట్టారు. ఇందులో ఆర్ఆర్ అసిస్టెంట్ ఉదయ్ భాస్కర్, రైజెస్ టీమ్ ఫీల్డ్ తనిఖీ చేశారు. రోడ్డు వెంబడి నష్టపోయే ఇళ, పంటలు, ప్రభుత్వ ఆస్తులను పరిశీలించారు. నష్టపోయే కుటుంబాలను అడిగి వారి అభిప్రాయాలను, సలహాలను, సూచనలను తెలుసుకున్నారు. త్వరలోనే పరిహారం అందుతుందని తెలిపారు. ముని రామయ్య, నాగరాజు, రత్నయ్య పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-గుడిపల్లి: మండలంలోని కుప్పం-పలమనేరు రోడ్ చెప్పిడిగురులు క్రాస్‌లో 10 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు. వివరాలు.. శుక్రవారం ఇన్‌స్పెక్టర్ రియాజ్ అహ్మద్, సబ్ ఇన్‌స్పెక్టర్ రామాంజనేయులు, సిబ్బంది చెప్పిడిగురులు క్రాస్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా శాంతిపురం మండలం, కడపల్లి పంచాయతీ, మాదనపల్లి గ్రామస్థుడు మునివెంకటప్ప(55) అతని నుండి 10 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అతన్ని విచారించగా అతనికి విశాఖ పట్నానికి చెందిన వ్యక్తి తనకు ఇస్తాడని తెలిపారు. సదరు గంజాయిని మునివెంకటప్ప చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి కుప్పం మరియు బెంగళూరు పరిసర ప్రాంతాలలో అమ్ముతాడని విచారణలో తెలిసింది. దీనిపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి ముద్దాయిని రిమాండుకు కుప్పం కోర్టుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

నాటు సారా పట్టివేత

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: నాటు సారాను పట్టుకున్నట్లు శుక్రవారం ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. ఎస్సై సమాచారం మేరకు... మండలంలోని కోరివివారిపల్లి గ్రామానికి చెందిన వరదరాజులు సొంతంగా నాటు సారా తయారుచేసి విక్రయించేందుకు బిందెలో తీసుకువెళ్తుండగా అతనిపై అనుమానం రావడంతో పోలీసులు పరిశీలించగా ఐదు లీటర్ల నాటు సారా కలిగి ఉన్నట్లు తెలిపారు. అనంతరం సారాను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

నాటు సారా ఊట ధ్వంసం

ప్రజాశక్తి-సోమల: సదుం పంచాయతీ కొత్తపల్లి గ్రామానికి చెందిన మనోహర్ నాటు సారా కాంచి అమ్మకాలు సాగిస్తున్నాడన్న సమాచారం మేరకు శుక్రవారం అతని వ్యవసాయ పొలం వద్ద పోలీసు సిబ్బందితో దాడి చేయగా 400 లీటర్ల నాటు సారా ఊటను గుర్తించి ధ్వంసం చేసి మరో ఐదు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొన్నారు. కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టు సదుం ఎస్సై మారుతి తెలిపారు.

పంట పొలాలపై ఏనుగుల దాడి

ప్రజాశక్తి-సోమల: మండలంలోని కొల్లావారి పల్లి, టిఎం గొల్లపల్లి గ్రామాల్లోని పంటలపై ఏనుగులు దాడిచేసినట్లు రైతులు తెలిపారు. శుక్రవారం నాగరాజు నాయుడు, మణి, సుబ్రమణ్యంల చెరకు, మామిడి, టమోటా పంటలపై దాడి చేసి ధ్వంసం చేశాయని రైతులు వాపోయారు. అర్ధరాత్రి వేళ చెరకు తోటలలో ప్రవేశించిన ఏనుగులు పంటను తొక్కి, చెరకు గానుగ గుడిసెలో నిల్వ ఉంచిన 2 మూటల బెల్లం ముద్దలను పూర్తిగా తిన్నట్లు తెలిపారు. అలాగే సమీపంలోని టమోటా చెట్లను తొక్కి, మామిడి కొమ్మలు విరిచేసినట్లు రైతులు చెప్పారు. పంట సాగు కోసం అప్పులు చేసి సొంత కష్టంతో పంటలు పండించి తీరా చేతికి అందే సమయంలో ఏనుగులు దాడి చేయడంతో ఆర్థికంగా నష్టపోతున్నామన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపించాలని రైతులు, ఈ ప్రాంత ప్రజలు కోరారు.

నాణ్యమైన పౌష్టికాహారం అవసరం

ప్రజాశక్తి-పెద్దపంజాణి: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఎదుగుదలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలకు వాటిని అందించాలని ఎంపీడీవో శ్రీనివాస్ విశ్వనాథ్ అన్నారు. అంగన్‌వాడీ సెంటర్లలో పిల్లల హాజరు శాతం పెంచాలని సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండలంలోని శంకర్రాయలపేట గ్రామ సచివాలయాన్ని పరిశీలించిన అనంతరం ఎంపిడిఓ అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లల హాజరు వివరాలను అంగన్‌వాడీ టీచర్ జ్యోత్స్నను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు ఇస్తున్న పౌష్టికాహారంపై ఆరా తీశారు. బలహీనంగా ఉన్న పిల్లలపై ప్రత్యేక దష్టి పెట్టాలని ఎంపిడిఓ సిబ్బందికి సూచించారు. అనంతరం పిల్లల బరువును పరిశీలించారు. విస్తరణ అధికారి పవన్ కుమార్, కార్యదర్శి సుబ్రమణ్యం, సుజాత తదితరులు పాల్గొన్నారు.

కుంట్రపాకంలో ఉచిత వైద్యసేవలు

ప్రజాశక్తి-క్యాంపస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, జాతీయ సేవా పథకం యూనిట్-3, సంకల్ప సూపర్ స్పెషాలిటీ సౌజన్యంతో కుంట్రపాకం గ్రామంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్-3 ప్రోగ్రాం అధికారి డాక్టర్ నీరజ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం వ్యక్తిగత జీవితంపైనే కాకుండా ఆర్థిక వ్యవస్థ పైన తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. సంకల్ప సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి స్త్రీ, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ వాణిరెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాలు దాటిన మహిళలు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులను విధిగా చేయించుకోవాలని సూచించారు. మెనోపాజ్ తర్వాత మహిళలు కాల్షియం ఎక్కువగా ఉన్న ఆహారంతోపాటు కాల్షియం టాబ్లెట్లు వేసుకోవాలని సలహా ఇచ్చారు. కోవిడ్ మహమ్మారి ఆరోగ్య సమస్యలను మ రింత తీవ్రతరం చేసిందని, ఇదివరకే ఉన్న అసమా నతలు ఇంకా పెరిగా యని.. మహిళలు విధిగా పండ్లు, ఆకుకూరలు, గుడ్డు, పోషక విలువలు మెండుగా ఉన్న ఆహారాన్ని విధిగా తీసుకొని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని చెప్పారు. 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శుభ, పద్మనాభ రెడ్డి, కరీముల్లా, సంకల్ప ఆసుపత్రి జనరల్ మేనేజర్ జాన్‌చౌదరి, మేనేజర్ ఆసిఫ్, ఇతర వైద్య సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 2ND ADDITIONAL JUNIOR CIVIL JUDGE, CHITTOOR
I.A.No. 731 of 2022
O.S.No. 811 of 2022
Between:
Golla Haribabu Naidu ... Petitioner/Plaintiff
And:
1) G.Krishnama Naidu, & 2 others ... Respondents/ Defendants
NOTICE TO 3RD RESPONDENT
To
E. Ethirajulu Naidu,
S/o Krishnama Naidu,
aged about 46 years, Hindu, Business, r/at Papisettypalli village and post, Gudipala Mandal, Chittoor District, A.P
Sir,
Please take notice that the above I.A.No. **731 of 2022** is posted to **06-04-2023** for your appearance before the said court. Please be present on the said date before the Hon'ble court at **10-30 A.M.** either in person or through an Advocate and to raise objections if any, failing which the matter will be decided in your absence as ex-parte.
Hearing date: **06-04-2023**
Smt. Babitha
Advocate- Cell No. 9908335523

IN THE COURT OF THE 2ND ADDITIONAL JUNIOR CIVIL JUDGE, CHITTOOR
O.S.No. 811 of 2022
Between:
Golla Haribabu Naidu ... Plaintiff
And:
1) G.Krishnama Naidu, & 2 others ... Defendants
SUIT SUMMONS TO THE 3RD DEFENDANT
To
E. Ethirajulu Naidu,
S/o Krishnama Naidu,
aged about 46 years, Hindu, Business, r/at Papisettypalli village and post, Gudipala Mandal, Chittoor District, A.P
Sir,
Please take notice that the above suit is posted to **06-04-2023** for your appearance before the said court. Please be present on the said date before the Hon'ble court at **10-30 A.M.** either in person or through an Advocate and to raise objections if any, failing which the matter will be decided in your absence as ex-parte.
Hearing date: 06-04-2023
Smt. Babitha
Advocate- Cell No. 9908335523